

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదివారం 01, జూన్ 2025 పేజీలు - 8

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట


# పంచాయతీ ఎన్నికలకు సిద్ధమవుతున్న సర్కార్

## - జూలైలో పంచాయతీ... ఆ తర్వాతే ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలు

## - జులై చివరి వారంలో నోటిఫికేషన్ వచ్చే అవకాశం

## - సంక్షేమ పథకాలు, పెండింగ్ పనుల వేగవంతం పై సర్కార్








**ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో**

స్థానిక ఎన్నికలను జూలై చివరిలో నోటిఫికేషన్ వేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. ముందుగా గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించి అనంతరం ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం చేపట్టిన పథకాల గురించి, గ్రామాలలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగ దిన పూర్తి చేసి ఎన్నికలకు పోవాలని సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూనే ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి తో పాటు మంత్రులు వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష సమావేశాల ద్వారా ఆదేశాలు జారీ చేస్తున్నారు ఇప్పటికే స్థానిక సంస్థల పదవీకాలం పూర్తయి ఏడాదిన్నర కాలం గడువు పూర్తయింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని ముందుగానే నిర్ణయం తీసుకున్న విషయం తెలిసింది. ఇందుకు సంబంధించిన బిల్లులను అసెంబ్లీలో ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపినప్పటికీ కేంద్రం ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. స్థానిక సంస్థల్లో పాత రిజర్వేషన్ అమలు చేస్తారా లేదా బీసీలకు 42 శాతం కేటాయిస్తారనేది ప్రజల్లో నెలకొన్న సందేహం. ఎస్సీ ఎస్టీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కేటాయించి, మిగతా భాగాన్ని బీసీలకు ఇవ్వాల్సి ఉంటుంది. అయితే ఉమ్మడి నల్గొండ జిల్లా లో 1768 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఇందులో నల్లగొండ జిల్లాలో 31 మండలాలు 856 గ్రామపంచాయతీలు, 7392 వార్డులు ఉన్నాయి, సూర్యాపేట జిల్లాలో 23 మండలాల్లో 486 గ్రామపంచాయతీలు, 4388 వార్డులు, అదేవిధంగా యాదాద్రి జిల్లాలో 17 మండలాల్లో 426 జిపిలు ఉండగా 3 698 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. గ్రామ పంచాయతీల ఎన్నికల తర్వాతే ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు నిర్వహించాలని ఆ తర్వాత మున్సిపాలిటీలో ఎన్నికలు కూడా నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతుంది. ప్రభుత్వం ఏడాది కాలంలో తలపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు పలు విధాలుగా అవాంతరాలు చెప్పడం, పథకాల అమలులో వినలేని జాప్యం కారణంగానే ప్రభుత్వం ఇంతకాలం ఎన్నికల జోలికి పోలేదని తెలుస్తుంది. అయితే జూన్ రెండవ తేదీన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 6 గ్యారంటీ పథకాల అమలుతో పాటు కొత్త స్కీం లను ముఖ్యమంత్రి ప్రకటించే

మిగతా 3లో

# మాడవీధుల్లో జోడు సేవ

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మినరసింహస్వామి పుణ్యక్షేత్రంలో శనివారం భక్తులు వేసవి సెలవులు కావడంతో స్వామివారిని అధిక సంఖ్యలో దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ప్రధానాలయంలో నిత్య ఆరాధనలు, కళ్యాణంతో పాటు, సుదర్శన నరసింహ హెూమం పర్వాలు శాస్త్రపరంగా జరిగాయి. సుప్రభాతంతో పంచనారసింహులను మేలుకొల్పి పూజారులు ఆరతి నివేదన జరిపి ఉత్సవమూర్తులను పంచామృతంతో అభిషేకించారు. దర్శనమూర్తులకు స్వర్ణపుష్పార్చన జరిపి అలంకరించారు. వేదమంత్రాలతో సుదర్శన నారసింహ హెూమం జరిగింది. విశ్వక్సేన ఆరాధనతో పాంచరాత్ర ఆగమశాస్త్రనుసారంగా నిత్య కళ్యాణం చేపట్టారు. సాయంత్రం అలంకార సేవ ప్రతిష్టామూర్తులకు ఆరాధన జరిపారు. రాత్రి తొమ్మిది గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన అనగా ఆలయము మూసి వేయబడును. శనివారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 56,14,289.



# జూన్ 2న నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి





## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ జిల్లా బ్యూరో**

రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ 2న పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించే వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా అధికారులతో కోరారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై శనివారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. వర్షాన్ని దృష్టిలో ఉంచుకొని ఏర్పాట్లు చేయాలని, ఇందుకుగాను అవసరమైతే రైన్ ప్రూఫ్ టెంటు వేయించాలని చెప్పారు. వివిధ శాఖల అభివృద్ధిని తెలిపే విధంగా శకటాలను ప్రదర్శించాలని, అదే విధంగా స్టాల్స్ ఏర్పాటు చేయాలని, అత్యవసర సేవలను అందించే వైద్య ఆరోగ్య, ఫైర్, ఆర్‌అండ్‌బి తదితర శాఖలు వారి శాఖల ద్వారా ముఖ్యమైన సేవలు ప్రజలకు తెలిసే విధంగా ప్రదర్శించాలని అన్నారు. రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా పోలీస్ పరేడ్ మైదానంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించాలని డీఈఓను ఆదేశించగా, వేడుకలకు వచ్చే వారందరికి కుర్చీలు, తాగునీరు, టెంట్లు, ఇతర ఏర్పాట్లు చేయాలని కోరారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం సైతం రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని, వేడుకల నిర్వహణలో భాగంగా పోలీస్ తరఫున అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అంతకుముందు రెవెన్యూ

మిగతా 3లో

# విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి



అడ్డగూడూర్ మేజర్ న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండలంలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో చిగుళ్ల వెంకన్న ఎద్దు విద్యుత్ షాక్‌తో శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందింది. రైతు వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం రోజువారిగా మేతకు ఎడ్లను మేపుతుండగా సాయంత్రం వర్షం రావడంతో ట్రాన్స్‌ఫార్మర్ దగ్గరగా మేస్తున్న ఎద్దు విద్యుత్ షాక్‌తో మృతి చెందిందని వాపోయారు. ట్రాన్స్‌ఫార్మర్ పూర్వం నుండి కిందికి ఉందని విద్యుత్ అధికారులు పైకి లేపలేకపోయారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రమాదకరమైన ట్రాన్స్‌ఫార్మర్‌ను గుర్తించాలి కరెంట్ స్తంభాలు లేకుండా గుంజలు నాటి నేలపై పరిచిన కరెంట్ తీగలను గుర్తించి విద్యుత్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని రైతు వెంకన్న ఎద్దు సుమారు లక్షా ముప్పై వేలు ఉంటుందని ప్రభుత్వం న్యాయం చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# దళితుల సమస్యల పరిష్కారం కోసమే పౌర హక్కుల దినోత్సవం



భువనగిరి, మేజర్‌న్యూస్ : దళిత వార్డుల్లో అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసమే పౌర హక్కుల దినోత్సవం జరుపుకుంటున్నామని కేసారం గ్రామ స్పెషల్ ఆఫీసర్ ప్రసాద్, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్ అన్నారు. శనివారం భువనగిరి మండలంలోని కేసారం గ్రామంలో జరిగిన పౌరహక్కుల దినోత్సవంలో వారు పాల్గొని మాట్లాడారు. కేసారం గ్రామంలో బతుకమ్మ పండుగ సమయంలో దళితులపై వివక్ష కొనసాగుతోందని, గ్రామంలోని దళితుల ఇండ్ల పై వెళుతున్న 11 కే వి విద్యుత్ వైర్లను తొలగించాలని, గ్రామంలో కుక్కల బెడద అధికంగా ఉందని, గ్రామంలో వ్యవసాయానికి అదనపు ట్రాన్స్ ఫారం కావాలని గ్రామస్తులు పౌర హక్కుల దినోత్సవంలో పిర్యాదు చేశారు. గ్రామంలోని సమస్యల పరిష్కారానికి కృషి తెస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ బలరామ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రమాదేవి, సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి రమేష్, హెచ్‌డబ్ల్యూఓ ఆనంద్, మాజీ వార్డు సభ్యులు జ్యోతి, కాశపాక మహేష్, వెంకటేశం, ఎంఎన్ఎం, గ్రామస్తులు పాల్గొన్నారు.

### గుర్రంపోడ్ మండల పాత్రికేయుల ఆధ్వర్యంలో

# ఘనంగా ఎస్ఐ మధు జన్మదిన వేడుకలు



గుర్రంపోడ్, మేజర్ న్యూస్ : గుర్రంపోడ్ మండల సబ్ ఇన్స్‌పెక్టర్ పసుపులేటి మధు జన్మదిన వేడుకలను శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో గుర్రంపోడు మండల పాత్రికేయుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై పసుపులేటి మధును గుర్రంపోడు మండల పాత్రికేయులు శాలువాతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుర్రంపోడు మండల పాత్రికేయులు రావుల వెంకటనారాయణ గౌడ్, కొత్త నాగరాజు, ఎడవల్లి రమేష్, వద్దిరెడ్డి శివారెడ్డి, ఐతరాజు నాగరాజు, దోటి గణేష్, పోలేపల్లి శేఖర్, ముష్టిపల్లి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మందుల సామేల్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

### మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బంటు బద్రి



నూతనకల్, మేజర్‌న్యూస్ : జరగనున్న మంత్రివర్గ విస్తీర్ణంలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన,తుంగతుర్తి నియోజకవర్గంలో అత్యంత ప్రజాదరణ కలిగి ఉన్న శాసనసభ్యులు మందుల సామేల్‌కు మంత్రి పదవి ఇవ్వాలని మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బంటు బద్రి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో మునుపెన్నడూ లేని విధంగా భారీ మెజారిటీతో గెలుపొందిన, మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఉద్యమ నేత, శాసనసభ్యులు మందుల సామేల్‌కు మంత్రి పదవి తప్పకుండా ఇవ్వాలని వారు అధిష్టానాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకుడు దేవరకొండ సాయి, సురిగి రమేష్, వీరబోయిన గంగాధర్, విజేందర్, సురిగి పవన్, ఎర్రయ్య పాల్గొన్నారు.

### తీర్మలాపూర్ గ్రామంలో

# సీఎం బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : జూన్ 6వ తేదీన తుర్కపల్లి మండలం తిర్మలాపూర్ గ్రామ పరిధిలో నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి బహిరంగ సభ స్థలాన్ని శనివారం జిల్లా కలెక్టర్ హనుమంతు రావు పరిశీలించారు. ఈ సందర్భంగా స్థలాన్ని పూర్తిగా పరిశీలించి బహిరంగ సభకు, పార్కింగ్కు,హెలిపాడ్ కోసం స్థలాలను పరిశీలించారు. ఇట్టి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, డిసిపి అక్షాన్ష్ యాదవ్, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ, ఏసీబీ శ్రీనివాస్ నాయుడు, సిఐ శంకర్ గౌడ్, ట్రాఫిక్ సీఐ ఎలగొండ కృష్ణ, తాసిల్దార్ దేశ నాయక్, ఆర్అండ్‌బి ఈ బాల ప్రకాష్, ఎస్సై తక్యుద్దీన్, ట్రాఫిక్ ఎస్ఐ దేవేందర్, ఆర్ఐలు జహంగీర్, రఘు రామారావు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ వెంకటేష్, నాయకులు రాజారాం నాయక్, పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలకు సిద్ధమవుతున్న సర్కార్

(మొదటిపేజీ తరువాయి)

అవకాశం ఉండటంతో కాంగ్రెస్ నేతల్లో నూతన ఉత్సవం వ్యక్తమవుతుంది. పలు నియోజకవర్గాల్లో ముఖ్యంగా పల్లెలు, పట్టణాల్లో రోడ్లు, డ్రైనేజ్, కమ్యూనిటీ హాల్ భవనాలు ఇతర అభివృద్ధి పనులు అసంపూర్తిగా నిలిచిపోవడంతో వీటికి నిధులు ఆగిపోవడం కారణంగానే ఎన్నికలను ఎంతకాలం వాయిదా వేస్తూ వస్తున్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వం ప్రజా పాలనలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా అమలు చేసి ప్రజలను అధికార పార్టీ వైపు మొగ్గు చూపే విధంగా ప్రభుత్వం కసరత్ చేస్తుంది. ముఖ్యంగా సంక్షేమ పథకాలలో కీలకమైన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు అందజేసి రాజీవ్ యువ వికాసం, కొత్త రేషన్ కార్డులు, రైతులకు రైతు భరోసా, పంట నష్టపరిహారం గిరి వికాస్‌తో పాటు గ్రామపంచాయతీలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను టార్గెట్ చేసుకొని ప్రభుత్వం ఎన్నికలకు వెళ్లాలని చూస్తున్నట్లు సమాచారం. ప్రజల ముంగిట అభివృద్ధి పనులు ఎరగా చూపి జూలైలో సర్పంచ్ ఎన్నికలు ఆ తర్వాత ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలు నిర్వహించేందుకు పక్కా ప్లాన్ చేసినట్టు తెలుస్తుంది. ఆగస్టు 10వ తేదీలోగా గ్రామపంచాయతీ ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసి పంద్రాగస్టు రోజు పాలకవర్గాలతో జెండా వందనం చేయించే విధంగా యాక్షన్ ప్లాన్ చేసినట్లు సమాచారం. ఈ జూన్ చివరి వారంలో ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయవచ్చని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పెట్టుబడి సహాయం కింద రైతులకు అందిస్తున్న రైతు భరోసా పథకం ఇదివరకు నాలుగెకరాలకు మాత్రమే పరిమితం చేసింది. మిగతా రైతులకు తమ ఖాతాలో డబ్బుల కోసం రైతు భరోసాతో ఎదురుచూస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం రైతు భరోసా కింద విడుదలవారీగా నెలరోజులు నిధులు విడుదల చేసే విధంగా చర్యలు చేపడుతున్నారు. ఇప్పటికే ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తొ సూర్యాపేట జిల్లాలో మంత్రుల ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి లతో సమావేశం నిర్వహించి అధికారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు కృషి చేయాలని స్థానిక సంస్థల ఎన్నికలకు కూడా సిద్ధంగా ఉండాలని సమావేశంలో పేర్కొన్నట్లు తెలుస్తుంది. ఇటీవల రాష్ట్ర రాజకీయ పరిణామాలు కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్నాయన్న భావనతో పార్టీ ఈసారి స్థానిక సంస్థలలో విజయాన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం ఉన్న వాతావరణాన్ని అదును చేసుకుంటూ బీసీలకు రిజర్వేషన్ అంశాన్ని సానుకూలంగా మలిచేందుకు ప్రభుత్వ యంత్రాంగం కసరత్తు చేస్తోంది.

# జూన్ 2న నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

(మొదటిపేజీ తరువాయి)

అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ రాష్ట్రావతరణ దినోత్సవ వేడుకల వివరాలను, షెడ్యూల్‌ను తెలియజేస్తూ, జిల్లాలో నిర్వహించనున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని, ఉదయం 9 గంటల 45 నిమిషాలకు క్లాక్టవర్ సెంటర్‌లో ఉన్న అమరవీరుల స్థూపం వద్ద మంత్రితో పాటు, జిల్లా కలెక్టర్, ఎస్పీలు పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పిస్తారని, ఉదయం 10 గంటలకు పోలీసు పరేడ్ మైదానంలో జాతీయ పతాక ఆవిష్కరణ, శకటాల ప్రదర్శన, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, స్టాల్స్ సుదర్శన ఉంటుందని తెలిపారు. క్లాక్ టవర్ వద్ద ఉన్న అమరవీరుల స్తూపం వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాల్సిందిగా మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్లో డయాస్ తో పాటు, ఇరువైపుల ప్రముఖులు ప్రజలు, మీడియా, అధికారులకు సీటింగ్ ఏర్పాటు చేయాలని, వర్షం వచ్చిన తడవకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, పరేడ్ గ్రౌండ్లో మున్సిపల్ కమిషనర్, తసిల్దార్, రిజర్వు ఇన్స్పెక్టర్లు జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమ ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లా విద్యాశాఖ ద్వారా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించవలసిందిగా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. ముఖ్యమైన శాఖలు శకటాలను ఏర్పాటు చేయాలని, అదేవిధంగా స్టాల్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో భాగంగా ఆయా కార్యాలయాలలో జాతీయ పతాక ఆవిష్కరణ అనంతరం ఉద్యోగులందరూ పోలీస్ పరేడ్ మైదానంలో హాజరు కావాలని చెప్పారు. విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో ఎస్ఈతో కోరారు. స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : జూన్ 2న అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ సమావేశ మందిరంలో శనివారం జూన్ 2న నిర్వహించే రాష్ట్ర అవతరణ వేడుకల సందర్భముగా వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవన ఆవరణలో నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా వివిధ శాఖలు ప్రదర్శన స్టాళ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. అమరవీరుల స్తూపం వద్ద, సభాస్థలి వేదికను పూలతో అందంగా అలంకరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సభావేదిక, సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పోలీసు గౌరవ వందనంతోపాటు వేడుకలలో పోలీసు బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులకు, విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని విద్యుత్ అధికారులకు సూచించారు. పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని డిఈఓ అశోక్‌కు తెలిపారు. వేడుకల ఏర్పాట్లలో ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాట్లపై అధికారులతో కలిసి పరిశీలించారు. స్టేజి స్టాల్స్ ఏర్పాట్లకు కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యాలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ వి అప్పారావు, ఏఆర్ డిఎస్పీ నరసింహ చారి, ఎస్సీ కార్పోరేషన్ ఏడి శ్రీనివాస్ నాయక్, మైనార్టీ అభివృద్ధి అధికారి జగదీష్‌రెడ్డి, డిటిడిఓ శంకర్, కార్యాలయ సుదర్శన్ రెడ్డి, డిప్యూటి సీఈఓ శిరీష, బిడబ్ల్యుఓ నరసింహారావు, మిషన్ భగీరథ ఇంజనీర్లు అరుణాకర్ రెడ్డి, శ్రీనివాస్, రాజశేఖర్, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసులు, డిపిఓ యాదయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చలో వరంగల్‌కి బయలుదేరిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు



చిలుకూరు, మేజర్‌న్యూస్ : చిలుకూరు మండలం నుండి మన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఢిల్లీలో 27వ తారీఖున పద్మశ్రీ అవార్డు అందుకుని తిరిగి తెలంగాణ గడ్డపై వరంగల్ జిల్లాకి వస్తున్న మందకృష్ణ మాదిగ గాకు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అను బంధ సంఘాలు ఘనమైన స్వాగతం సుస్వాగతం తెలుపుటకు మే 31న చలో వరంగల్ జనసాంద్రతతో బయలుదేరిన నాయకులు కార్యకర్తలు ఎమ్మార్పీఎస్ ఎం ఎస్పి రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షు డు మల్లెపంగు సూరిబాబు మాదిగ, ఎంఎస్పి కోదాడ టౌన్ అధ్యక్షులు షేక్ మౌలా నా, చిలుకూరు మండలం ఎంఎస్పి అధికార ప్రతినిధి మేరిగా రామారావు మాది గ, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జిల్లా ఉపేందర్ మాదిగ, ఎంఎస్పి గ్రామ శాఖ అధ్యక్షులు కందుకూరి ఎల్లయ్య మాదిగ, యూత్ అధ్యక్షులు కందుకూరు రాకేష్ మాదిగ, విలేకరి కాంపాటి గురవయ్య మాదిగ, మూకపంగు సైదులు మాదిగ, మల్లెపంగు వీరబాబు మాదిగ, గజ్జి సైదులు మాదిగ, ఉపేందర్ పాల్గొన్నారు.

**కోదాడ :** భారతదేశ అత్యున్నత పురస్కారం పద్మశ్రీ అవార్డును తీసుకుని శనివారం



ఢిల్లీ నుండి తెలంగాణ రాష్ట్రంలోని తన స్వగ్రామమైన వరంగల్ గడ్డపై అడుగు పెడుతున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగకి ఘనంగా స్వాగతం పలకడానికి కోదాడ పట్టణం, నియోజకవర్గ కేంద్రం నుండి ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ ఆధ్వర్యంలో భారీగా సంఘం నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు.

# పొగాకు దూరంగా ఉండండి ఆరోగ్యంగా జీవించండి




నూతనకల్, మేజర్‌న్యూస్ : పొగాకు దూరంగా ఉండండి ఆరోగ్యంగా జీవించండి, మద్యపానం,ధూమపానం ఆరోగ్యానికి హానికరం అంటూ ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా తన వినూతన ప్రచారంతో శనివారం మండల కేంద్రంలోని సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారిపై ప్రజలకు అవగాహన కల్పించారూ ప్రభుత్వ ఉపాధ్యాయుడు, సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొగాకు మీ ఆరోగ్యాన్నే కాదు మీ జీవితాన్ని కూడా కాల్చేస్తుందని, కాబట్టి పొగాకు కు దూరంగా ఉండి మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరుతూ మద్యపానం, ధూమపానం, డ్రగ్స్ ద్వారా ప్రజలకు వ్యాపించే వ్యాధులను, కలిగే ప్రమాదాలను గురించి తెలియజేస్తూ తన ప్రచారాన్ని కొనగిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి సీఐ నరసింహారావు, ఎస్ఐ గోపాల్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అహల్యభాయ్ హొల్కర్ జయంతి





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పట్టణంలో లోకమాత రాణి అహల్యభాయ్ 300వ జన్మదినాన్ని పురస్కరించుకొని శోభయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమ జిల్లా కన్వీనర్ పాదరాజు ఉమాశంకర్, కో కన్వీనర్ (మహిళా మోర్చా) జిల్లా అధ్యక్షురాలు మాధురి చంద్ర అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు, విశిష్ట అతిథిగా జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ అహల్యాబాయ్ 300 వ సంవత్సరాల క్రితమే సతీసహగమనాన్ని, మహిళలకు ఆస్తిలో వాటాన్ని అదేవిధంగా పిల్లలు లేని వాళ్ళకి దత్తత తీసుకోవచ్చు అనేటువంటి కార్యక్రమాల్ని చేపట్టారు. ఆనాటి మొగలలు హిందూ దేవాలయాలను, దురాక్రమ పాలుచేస్తే అహల్యభాయ్ తిరిగి వాటిని పునర్నిర్మించి శివ భక్తురాలు అయ్యింది. దీరవనిత అహల్యాబాయ్ మహేశ్వరి ప్రాంతంలో ఇండస్ట్రీలను స్థాపించి మహేశ్వరి చీరలకు వన్నె తెచ్చారు. కులాలకు వ్యతిరేకంగా అందరూ ఒకటే అనేటువంటి నినాదంతో వారి పిల్లల కూడా కులాంతర వివాహాలు చేసి ఆనాడే అందరం ఒకటే అనేటువంటి భావనను నింపారు.. ఇలాంటి గొప్ప వ్యక్తిని తీరవనితను రాష్ట్ర ప్రభుత్వం పాఠ్యాంశ పుస్తకాలలో చేర్చాలని భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షులు కర్రే ప్రవీణ్ రూరల్ అధ్యక్షురాలు గుంటుపల్లి మహేశ్వరి ఈ కార్యక్రమ మెంబెర్స్, దయ్యాల కుమారస్వామి, సృజన్ గౌడ్, దాసరి మల్లేశం, వేముల అశోక్, రచ్చ శ్రీనివాస్, అచ్చయ్య, చందుపట్ల వెంకటేశ్వర్లు, మాధవి, లక్ష్మి, బలరాం, సురేష్ రెడ్డి,గంగేష్,మేకల శ్రీనివాస్,వినోద్, కుమారస్వామి, నల్లమాసు వెంకటేశ్వర్లు, శేఖర్ రెడ్డి ఆకుల చంద్రమౌళి, జిల్లా భాను, మాండోజీ నరేష్, అజయ్, భోంగిరి శ్యామ్, అశోక్ బెలిదే, లెంకలపల్లి శ్రీను ,రాజీ రెడ్డి, వాసుదేవరెడ్డి, కర్రే లక్ష్మయ్య, ఆవుల సత్యనారాయణ, రుద్రాక్ష నవీన్, పబ్బల్ సాయి, ప్రభాకర్, గోపాల ప్రవీణ్, జగిని నవీన్, గాదె వంశీ, వంగ శ్రీకాంత్, భీమగాని శ్రీకాంత్, చిట్యాల ప్రవీణ్, భాను, కళ్యాణ్, కర్రె శ్యామ్, బోగ అజయ్, నాగరాజు, వినోద్, దేవేందర్,బి సాయి, కుమార్, రాణి, స్వాతి, చిత్రలేఖ, అర్చన, కీర్తి,విజయ, శోభ, గాయత్రి భజన భక్తి మండలి మహిళలు, హరే కృష్ణ హరే రామ భజన భక్తి మండలి వారు,జిల్లా ఆపై నాయకులు, అన్ని మండలాల కన్వీనర్స్, కో కన్వీనర్స్, మహిళలు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# వరంగల్ సభకు తరలి రండి

చిట్యాల, మేజర్‌న్యూస్ : పద్మశ్రీ అవార్డుతో తిరిగి వస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవ స్థాపకుడు మందకృష్ణ మాదిగకు ఘనస్వాగతం పలికేందుకు ఎమ్మార్పీఎస్ శ్రేణులు మే 31న వరంగల్ తరలిరావాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరసాని గోపాల్ పిలుపునిచ్చారు. మాదిగ జాతి ఆత్మ గౌరవాన్ని దేశవ్యాప్తంగా నిలిపిన మందకృష్ణకు డప్పులతో పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలకనున్నట్లు తెలిపారు. జిల్లా నుంచి శ్రేణులు పెద్ద ఎత్తున విచ్చేయాలని విజ్ఞప్తి చేశారు.

# మండలంలో రెవెన్యూ సదస్సులు

చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలంలో జూన్ 3 నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ కృష్ణ నాయక్ తెలిపారు. 3న పెద్దకాపర్తి, వట్టిమర్తి, 4న ఏపూరు, వనిపాకల, 5న పేరేపల్లి, ఉరుమడ్ల, 6న చిన్నకాపర్తి, తాళ్ల వెల్లంల, 9న గుండ్రాంపల్లి, ఎలికట్టే, 10న సుంకెనెపల్లి, నేరడ, 11న పిట్టంపల్లి, శివనేనిగూడెం, 12న వెలిమినేడు, చిట్యాలలో సదస్సులు ఉంటాయన్నారు. ఈ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జూన్‌లో జరిగే ఐఎఫ్‌డబ్ల్యూజే

# జాతీయ మహాసభను జయప్రదం చేద్దాం

**- టిజెయు రాష్ట్ర కార్యదర్శి దశరథ**



భువనగిరి, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టు సమ స్యలను పోరాడి సాధిద్దామని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి దశరథ అన్నారు. శనివారం ఎస్వి కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ జర్నలిస్టు యూని యన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో జరిగిన సమావే శంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి దశరథ పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగిందని సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండ్ల స్థలాల సమస్యలు, కార్పొరేట్ హాస్పిటల్‌లో హెల్త్ కార్డులు చెల్లకపో వడం, జర్నలిస్టులపై దాడులు పెరగడం, అర్హులైన అందరికీ అందరికీ అక్రీడేషన్ కార్డులు కల్పించాలని,50 సంవత్సరాలు పైబడిన జర్నలిస్టులకు పింఛన్ సౌకర్యం కల్పించాలని, ప్రతి జర్నలిస్టులకు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. జూన్ నెలలో హైదరాబాదులో జరిగే ఐఎఫ్‌డబ్ల్యూజె జాతీయ సమావేశాల్లో జర్నలి స్టులు అధిక సంఖ్యలో పాల్గొని కోరారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర నాయ కులకు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుక్క అశోక్ జిల్లా ఉపాధ్యక్షులు రషీద్, జిల్లా కోశాధికారి భైరపాక సీరిల్, జిల్లా కార్యవర్గ సభ్యులు జి.శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు గడ్డం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పరిహారం విడుదలకు కృషి చేసిన ఎమ్మెల్యేకి ధన్యవాదాలు

## బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్

భువనగిరి, మేజర్‌న్యూస్ : బస్వాపురం ప్రాజెక్టు కోసం భూములు ఇచ్చిన బీఎన్ తిమ్మాపురం మరియు ఇతర గ్రామాల ప్రజలందరికీ అందరికి పరిహారం విడుదల చేయాలని కోరుతూ భువనగిరి ఆర్డీఓ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ బీఎన్ తిమ్మాపురలో ప్రాజెక్టు 16వ ప్యాకేజీలో భాగంగా ముంపుకు గురౌతున్న నివాసాలు, స్థలాలకు భూములకు సంభందించిన పరిహారం సుమారు నూట తొమ్మిది కోట్ల రూపాయలు రావాల్సి ఉన్నదని దానిలో భాగంగా 30 కోట్ల రూపాయలు ఐదు రోజుల క్రితం విడుదల అయ్యాయని ఇందుకోసం కృషి చేసిన స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమా ర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అయితే విడుదలైన డబ్బులో కొందరికే మాత్రమే అకౌంట్లలో డబ్బులు జమ అయ్యాయని, అక్కడ ఇండ్లు కోల్పోయిన దళితులకు డబ్బులు జమకాలేదని ఆవేదనతో గ్రామ దళితులంతా ఆర్డీఓ కార్యాలయానికి రావడం జరిగిందని అన్నారు. వినతిపత్రం స్వీకరించిన ఆర్డీఓ సానుకూలంగా స్పంధించి ఈ పది మందితో పాటుగా మరో పదిహేను మందికి కూడా పరిహారం అందజేస్తామని ఎలాంటి అపోహలను నమ్మొద్దని ఇందుకు సంబంధించిన ప్రాసెస్ జరుగుతున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య, సామాజిక ప్రజా సంఘాల నాయకులు ఇటుకల దేవేందర్, సురు పంగ శివలింగం, దుబ్బ రామకృష్ణ గ్రామస్తులు బిచ్చల మైసయ్య, నాగారం ఉపేం దర్, మహేష్, నాగారం పరమేష్, మహేష్ యువకులు, మహిళలు పాల్గొన్నారు.



## పౌర్ణమి సందర్భంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీసులు

### రీజనల్ మేనేజర్ జానీరెడ్డి



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : పౌర్ణమి సందర్భంగా తమిళనాడులోని అరుణాచల గిరి ప్రదర్శన కోసం జూన్ 9వ తేది సాయంత్రం 5.00 గంటలకు అన్ని డిపోల నుండి ప్రత్యేక బస్‌లు నడుపుతున్నట్లు ఉమ్మడి నల్గొండ రీజినల్ మేనేజర్ కే.జాని రెడ్డి తెలిపారు. రద్దీని బట్టి ప్రత్యేక సర్వీసులు నడిపిస్తామని, అరుణాచలం వెళ్ళే భక్తులకు ఆంధ్రప్రదేశ్‌లోని కాణిపాకం, తమిళనాడులోని వేలూరు గోల్డెన్ టెంపుల్ దర్శనం కూడా ఉంటుందని తెలిపారు. వివరాలకు 9298008888, అన్ని సమీప బస్ స్టేషన్‌లలో సంప్రదించాలన్నారు.

## ఇంటర్నల్ స్క్వేర్స్ టాస్క్ ఫోర్స్ ఆఫీసర్స్ ఆకస్మిక తనిఖీలు





మిర్యాలగూడ టౌన్, మేజర్ న్యూస్ : మిర్యాలగూడ మండలం పరిధిలోని కిసాన్ సీడ్స్ రైతు మిత్ర సీడ్స్ కొన్ని పట్టణ పరిధిలోని విత్తన దుకాణాలను ఇంటర్నల్ స్క్వేర్స్ టాస్క్ ఫోర్స్ ఆఫీసర్స్ గిరి ప్రసాద్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా వారు మాట్లాడుతూ డీలర్లు దుకాణా లలో రేట్ల పట్టిక స్టాక్ బోర్డులు స్టాక్ రిజిస్టర్లు అన్నీ విధిగా నిర్వహించాలని రైతులకు విక్ర య రసీదు తప్పకుండా ఇవ్వా లని సూచించారు. వారితోపాటు ఇన్చార్జి ఏడిఏ ధీరావత్ సైదా నాయక్ ఉన్నారు.

## ఉద్యోగ విరమణ



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ సహకార సంఘంలో కొన్ని సంవత్సరాలుగా అటెండర్‌గా పనిచేస్తున్న కాంపాటి నాగరత్నం పుల్లయ్య పదవి విరమణ కార్యక్రమాన్ని శనివారం కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు మాజీ సర్పంచ్ పారా సీతయ్య పాల్గొని ఘనంగా సన్మానించారు. చైర్మన్ శ్రీనివాసరెడ్డి తో పాటు విద్యార్థులు పాలకవర్గ సభ్యులు నాగరత్నం చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో చింతలపాటి శ్రీనివాస్, తోట జ్యోతి శ్రీనివాస్, సహకార సంఘ వైస్ చైర్మన్ నరేష్ కుమార్ డైరెక్టర్లు పార్వతి, రమాదేవి, ప్రభాకర్ రావు, సిరం శెట్టి వెంకటేశ్వర్లు, కమతం వెంకటయ్య, జాబిచెట్టి చంద్రమౌళి, వట్టే సీతారామయ్య, సెట్టి శ్రీనివాసరావు, సీఈఓ మంద వెంకటేశ్వర్లు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సామూహిక జన్మదిన వేడుకలు



కోదాడ, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలోనే కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం అనేక సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నదని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని స్థానిక పెన్షనర్స్ భవన్‌లో మే నెలలో జరుపుకునే విశ్రాంత ఉద్యోగుల పుట్టినరోజు వేడుకలను సామూహికంగా కేక్ కట్ చేసి ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆనందంగా, సంతోషంగా ఉంటేనే ఆరోగ్యానికి మంచిదని, ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. కోదాడ సంఘం వారు చేసే కార్యక్రమాలను చూసి రాష్ట్రవ్యాప్తంగా ఇతర పెన్షనర్లు అనుసరిస్తున్నారని, ఇది తమ సంఘానికి ఎంతో గర్వకారణం అన్నారు. అనంతరం పుట్టినరోజు జరుపుకుంటున్న వారిని శాలువా, మెమొంటోతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, రఘువర ప్రసాద్, విద్యాసాగర్, పొట్ట జగన్మోహన్ రావు,అమృత రెడ్డి, వరప్రసాద్, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

### - సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు మిర్యాల వెంకన్న



మునుగోడు, మేజర్‌న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల ముందు మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తాం అని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన హామీనీ నిలబెట్టుకోవాలని సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు, మునుగోడు తాజా మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా వెనుకబడ్డ ప్రాంతంగా గుర్తించబడ్డ మునుగోడుకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తే అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని ఆశా బావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేకి మంత్రి పదవి ఇవ్వకపోతే మునుగోడు నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ మీద నమ్మకం కోల్పోతారనీ తేల్చిచెప్పారు. అదేవిధంగా మునుగోడు నియోజకవర్గం అన్ని రంగాలుగా అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే శాయశక్తుల కృషి చేస్తున్నారని తెలిపారు. మునుగోడు ఎమ్మెల్యే మీద మునుగోడు అభివృద్ధి పైన అధిష్టానం చిన్నచూపు చూస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తప్పకుండా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి తప్పకుండా మంత్రి పదవి ఇచ్చి మాట నిలుపుకొవాలిని సూచించారు.

### గోదావరి జలాలను కొల్లగొట్టే

## బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టును వెంటనే ఆపాలి

### ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



మునుగోడు, మేజర్‌న్యూస్ : గోదావరి జలాలను కొల్లగొట్టే బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టును వెంటనే ఆపాలనీ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. శనివారం మునుగోడు మండల కేంద్రంలో జరిగిన సిపిఐ పార్టీ నియోజ వర్గ స్థాయి సమీక్ష సమావేశంలో ఆయన నది జలాల విషయమై మాట్లాడారు. గోదావరి నది జలాలు సముద్రంలో వృధాగా కలుస్తున్నావన్న పేరుతో రాయలసీమ జిల్లాలకు పెన్నా నది పరివాహక ప్రాంతాలకు తరలించే విధంగా ప్రాజెక్టు గోదావరి బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు చేపట్టడం కారణంగా తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఎమ్మెల్సీ ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తన అనుకూల ప్రభుత్వాలైన టిడిపి కుట్ర పూరితంగా గోదావరి బనకచర్ల ప్రాజెక్టు అనుమతులు పొందేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఇచ్చంపల్లి నుండి గోదావరి జలాలను తరలించే ప్రతిపాదనను తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకించడంతో గోదావరి జలాలు దిగువకుపోయిన తర్వాత ఆంధ్రప్రదేశ్ పరిధి నుండి వాటిని తరలించవచ్చునని కేంద్రంకుట్ర పన్నుతోందని ఆరోపించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ, ఏపీ సీఎం చంద్రబాబునాయుడు చేస్తున్న కుట్రల కారణంగా రానున్న రోజుల్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరగనుందని హెచ్చరించారు. నదీ జలాల సాధన కొరకు తెలంగాణలోని అన్ని రాజకీయ పక్షాలు కేంద్ర చర్యలను వ్యతిరేకించాలని కోరారు. ఈ సమావేశానికి చాపల శ్రీనివాస్ అధ్యక్షత వహించగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.అంజయ్య చారి, గురుజ రామచంద్రం, వెంకటేశ్వర్లు, నలపరాజు రామలింగయ్య, మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, దుబ్బాక భాస్కర్, బిక్షం రెడ్డి, రమేష్, బూడిద సురేష్ పాల్గొన్నారు.

## క్రీడా సామాగ్రి అందజేత

చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం వెలిమినేడు బీసీ కాలనీ యువతకు మాజీ వార్డు సభ్యుడు సత్తయ్య శనివారం క్రీడా సామాగ్రిని అందజేశారు. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, నరసింహ, శ్రీను, అంతటి నరసింహ, జహంగీర్, గోలి సురేష్, నాగరాజు, మహేష్ పాల్గొన్నారు.



## రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి

### కొంపెల్లి రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ వేదిరే విజయేందర్ రెడ్డి

మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం క్యాంపు కార్యాలయంలో నిర్వహించే రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి అని కొంపెల్లి రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ వెదిరే విజయేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభిమానులను, శ్రేణులను ఒక ప్రకటనలో కోరారు. రక్తదాన శిబిరం చండూరు రోడ్డులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు జరుగుతుందన్నారు. మునుగోడు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొనాలనీ కోరారు. రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని పిలుపునిచ్చారు.రక్తదాన శిబిరానికి వచ్చే ప్రతి ఒక్కరూ సకాలంలో హాజరై విజయవంతం చేయలన్నారు. కాంగ్రెస్ పార్టీ మరియు యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కావాలని కోరారు.



# అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణోత్సవం



భువనగిరి, మేజర్‌న్యూస్ : అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వర్ణగిరి క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో శ్రీ అష్టలక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పంచామృతములు, పసుపు, సుగంధ ద్రవ్యాలతో వేదమంత్రోచ్ఛారణలతో వసంతోత్సవ సేవను శోభాయ మానంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అర్చక స్వాములు కర్పూర మంగళ హారతులు సమర్పించారు. ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామి వారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో శనివారం సందర్భంగా జల నారాయణ స్వామి వారికి మంగళహారతులు సమర్పించారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్య పనులు నిరంతరం జరగాలి

## మండల పంచాయతీ అధికారి కే.స్వరూప రాణి



మునుగోడు, మేజర్‌న్యూస్ : గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్య పనులు నిరంతరం జరగాలనీ మండల పంచాయతీ అధికారి కే.స్వరూప రాణి సిబ్బందికి సూచించారు. శనివారం మండలంలోని బీరెల్లిగూడెం, రత్తిపల్లి,సింగారం గ్రామ పంచాయతీలలో జరుగుతున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశానుసారం పారిశుద్ధ్య పనులను ఆకస్మిక తనిఖీ చేశారు. వర్మి కంపోస్ట్ తయారీ, పల్లె పకృతి వన నర్సరీలను పరిశీలించారు. ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోనీ మరుగునీరు వీధిలోకి రాకుండా చూసుకోవాలన్నారు. గ్రామంలో ప్రతి వీధిలో చెత్త వేయకుండా ఇంటి ముందుకు వచ్చే గ్రామ పంచాయతీ ట్రాక్టర్ల లలో వేసి తడి పొడి చెత్తను డంపింగ్ యాడ్లకుకు పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిలు చిత్రం రమేష్, గీత, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# కామ్రేడ్ లింగయ్య 4వ వర్ధంతి వేడుకలు

**- భూస్వాముల పెత్తం దారులకు వ్యతిరేక పోరాటం**

**- ప్రజా సమస్యల పై ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివి**




భువనగిరి, మేజర్‌న్యూస్ : కామ్రేడ్ లింగయ్య 4వ వర్ధంతి సందర్భంగా మోటకొండూరు మండల పరిధిలోని వర్టూరు గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో కార్యవర్గ సభ్యులు,పల్లె వెంకన్న,గ్రామ శాఖ సెక్రెటరీ సుదగాని వెంకన్న,సహాయక సెక్రెటరీ పల్లె శ్రీనివాస్, మాట్లాడుతూ వర్టూరు గ్రామానికి చెందిన భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు కీర్తిశేషులు గట్టికొప్పుల లింగయ్య వర్ధంతి కార్యక్రమాన్ని జూన్ 1వ తేదీన మండల కమిటీ, గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నామని మండల స్థాయిలో భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు హాజరై



విజయవంతం చేయాలి అని తెలిపారు. ఈ సందర్భంగా కీర్తిశేషులు కామ్రేడ్ లింగయ్య, బడుగు బలహీన నిరుపేద కుటుంబాల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా వారి వెన్నంటూ ఉండి, 1946-1951సంవత్సర మధ్య కాలంలో తన18 సంవత్సరాల వయస్సులోనే భారత కమ్యూనిస్టు పార్టీలో సభ్యత్వం పొంది. కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలతో గ్రామస్థాయిలో రైతు సభలను నిర్వహించి రైతులందరినీ సంఘటితం చేసి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భూమికోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం,భూస్వాముల పెత్తందారులకు వ్యతిరేకంగా అహర్నిశలు పోరాటం చేశారని అన్నారు. పేద ప్రజలు ఆనాడు ఆరుగాలం కష్టపడి గ్రామాల్లో దుక్కి దున్ని వ్యవసాయం చేసి పంట పండిస్తే చేతికొచ్చే సమయంలో భూములపై అక్రమంగా భూషిస్తుల పేరిట,పన్నుల పేరుతో నిలువునా దోచుకుంటున్న నైజాం పాలకులపై భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో రైతు సంఘాలుగా ఏర్పాడి వారికి వ్యతిరేకంగా పోరాటం చేశారు అని అన్నారు. భారతీయ కమ్యూనిస్టు పార్టీ మండల కార్యవర్గ సభ్యునిగా అనేక ప్రజా సమస్యలపైన పోరాటం చేశారు.ఇదే వట్టూరు భారతీయ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో వార్డు మెంబర్ గా, నీటి సంఘం చైర్మన్ గా ఉండి ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ఆయన అన్నారు. మా మధ్య ఆయన లేకపోయిన వారు పేదలకు చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివి అని ఆయన లేని భారత కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటు ఏర్పడిందని కామ్రేడ్ లింగయ్య స్ఫూర్తితోనే కమ్యూనిస్టు పార్టీ బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ గ్రామ శాఖ సెక్రెటరీ సుదగాని వెంకన్న,మండల పార్టీ కార్యవర్గ సభ్యులు పల్లె వెంకన్న,సహాయక కార్యవర్గ సభ్యులు పల్లె శ్రీనివాస్,కర్ర సిద్ధులు,నల్ల రాములు,గువ్వ వెంకన్న పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగం లాభసాటి సాగుగా కృషి చేయాలి

## ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం





మునుగోడు, మేజర్‌న్యూస్ : వ్యవసాయ రంగం రైతులకు లాభసాటి సాగుగా వ్యవసాయ శాఖ అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం వ్యవ సాయ అధికారులకు సూచించారు. శనివారం మునుగోడు మండల కేంద్రంలో డివిజన్ వ్యవసాయ అధికారి ఏడిఏ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీని సన్మానించిన సందర్భంగా వారికి పలు సూచనలు చేశారు. రైతులకు నకిలీ విత్తనాలు చేరకుం డా కఠిన చర్యలు చేపట్టాలని, ఫర్టిలైజర్ పెస్టిసైడ్ బయోమందుల అమ్మకాల్లో తగు సూచనలు చేయాలని కోరారు. నకిలీ బయో మందులను అంటగట్టే యజమాలను ఉపేక్షించకుండా కఠిన చర్యలు చేపట్టాలన్నారు. దేశంలో రైతాంగం బాగుంటేనే అభివృద్ధి ముందుకు సాగుతాదని అభిప్రాయం వ్యక్తం చేశారు. నిజాయితీగా పనిచేసే అధికారులకు తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటా యని వారికి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏడిఏ వేణుగోపాల్, మునుగోడు వ్యవసాయ అధికారి ఏస్.పద్మజ, ఏఈఓలు మాదగోని నరసింహ, యాదగిరి, వహీద్ మల్లేశం, మౌనిక, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.